తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్-3 (ఖుర్‌ఆన్ అవగాహనం) మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది

64 ఆయత్‌లు మదీనా అవతరణ

# 24. అన్ నూర్

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

35 - 40 అల్లాహ్[61] గగన భువనాల వెలుగు.[62] (విశ్వంలో) ఆయన వెలుగుకు ఉపమానం ఎలా ఉంటుందంటే, గూటిలో దీపమున్నట్లు, దీపం ఒక గాజు బుగ్గ లోపల ఉన్నట్లు, గాజు బుగ్గ ఏమో ముత్యంలా మెరుస్తూ ఉన్నటువంటి తారవంటిది, మరి ఆ దీపమేమో ఒక శుభప్రదమయిన జైతూన్ చెట్టు చమురుతో వెలిగించబడుతున్నట్లు, ఆ చమురు, ప్రాక్‌జనీనమూ కానటువంటిది, పశ్చిమ జనీనమూ కానటువంటిది నిప్పు అంటినా అంటకపోయినా దాని చమురు దానంతట అదే రగుల్కొంటున్నటువంటిది, (ఇలా) వెలుగు పైన వెలుగు (పెరిగే సకల సాధనాలూ సమాయత్తమయినటువంటిది).

*(పాదసూచిక 61 గత సంచిక తరువాయి)*

వీరు తాము విశ్వసించినట్లు ప్రకటించేవారు, ముస్లిములలో కలసి ఉండేవారు, ముస్లిములతోపాటు, ముఖ్యంగా అన్సారులతోపాటు బంధుత్వాలు, సంబంధాలు కలిగినవారు. అందువల్లనే ముస్లిముల్లో ఉపద్రవాలు సృష్టించే అవకాశాలు మెండుగా వారికి దొరికేవి. కొందరు విష్కల్మష హృదయులయిన ముస్లిములు సయితం తమ సాదా సీదాతనం చేత, లేదా బలహీనత కారణంగా వారికి పని ముట్టుగా, అండదండలుగా కూడా మారిపోవడం కద్దు; కాని వాస్తవంగా ఈ కపటుల ప్రపంచ వ్యామోహం వారి కళ్ళకు గంతలు కట్టివేసింది. ఈమాన్ (విశ్వాసం) ప్రకటించినప్పటికీ, ఖుర్‌ఆన్ ద్వారా, మహనీయ ముహమ్మద్ (స) ద్వారా ప్రపంచంలో వ్యాపిస్తున్న కాంతికి వారు బహుదూరంగా ఉంటున్నారు. ఈ సందర్భంలో వారిని సంబోధించకుండా వారిని గురించి సెలవిచ్చిన దానికంతటికీ మూడు లక్ష్యాలున్నాయి. ఒకటి, వారికి బాగా అవగతపరచాలన్నది. అల్లాహ్ కారుణ్యం, ఆయన సంరక్షణాతత్వం ప్రప్రథమంగా కోరేదేమిటంటే, దారి తప్పి తచ్చాడే ప్రతి దాసునికి, అతడు ఎంతటి దుష్టుడయినా నీచుడయినా చివరి ఘడియ వరకు అతనికి బోధపరిచే ప్రయత్నం చెయ్యడం. రెండు, విశ్వాసం కాపట్యం రెంటి వ్యత్యాసం విడమర్చి వివరించడం; బుద్ధీ వివేకాలున్నా ఏ మనిషికీ ముస్లిమ్ సమాజంలోని విశ్వాసులు, ద్వంద్వనీతిపరు(మునాఫికు)లయిన వ్యక్తులమధ్య బేధం పాటించటం కష్టం కాకుండా ఉండటం; ఈ విశదీకరణ, వివరణల తరువాత కూడా ఎవరయినా కపటుల ఉచ్చులో చిక్కుకుంటే, లేదా వారికి వెన్నుదన్నుగా నిలుస్తే అతడు తన ఈ చర్యకు తానే పూర్తిగా బాధ్యుడయిపోతాడు. మూడు, మునాఫికులను (కపట విశ్వాసులను) అతి స్పష్టంగా హెచ్చరించడం, తద్వారా అల్లాహ్ విశ్వాసులకు చేసిన వాగ్దానాలు కేవలం నిష్కల్మష హృదయంతో విశ్వసించి ఆ విశ్వాసపు అవసరాల కనుగుణంగా నడచుకునే వారికే చెల్లుతాయన్న విషయం తెలుపడం. ఈ వాగ్దానాలు, కేవలం ముస్లిముల జనాభా లెక్కలలో చేరి ఉంటే వారందరికీ వర్తించవు. కనుక మునాఫికులు (కపటులు), ఫాసికులు (దైవాజ్ఞల్ని ఉల్లంఘించేవారు) ఈ వాగ్దానాలలో ఏదయినా భాగం పొందగలమని ఆశలు పెట్టుకోరాదని తెలుపడం.

62. భూమీ ఆకాశాలు అన్న పదం దివ్యఖుర్‌ఆన్‌లో సర్వసాధారణంగా 'విశ్వం' అనే అర్థంలో ప్రయోగించబడుతుంది. అందువల్ల మరో విధంగా ఆయత్ అనువాదం, అల్లాహ్ విశ్వాన్నంటికీ వెలుగు అని కూడా కావచ్చు.

కాంతి అంటే భావం వస్తువులు దేని మూలంగా వ్యక్తమవుతాయో ఆ పదార్థం అన్నది. అంటే అది స్వయంగానూ వ్యక్తమవుతుంది ఇతర పదార్థాలనూ వ్యక్తపరుస్తుంది. మానవుని మస్తిష్కంలో కాంతి, వెలుగు అన్న వాటి అసలు భావం ఇదే. ఏమీ కానరాని స్థితిని మానవుడు చీకటి, అంధకారం, తిమిరం అని పేరుపెట్టాడు. దీనికి భిన్నంగా అంతా కనిపించగానే ప్రతిదీ వ్యక్తమవగానే మనిషి వెలుతురు వచ్చేసిందని అంటాడు. పరమ ప్రభువు అల్లాహ్‌కు 'కాంతి' అనే పదం ఈ ప్రాథమిక భావంలోనే ప్రయోగించడం జరిగింది. దైవం మన్నించుగాక ఆయనేదో కాంతి కిరణం అనే భావంలో కాదు. కాంతికిరణం ఒక్క సెకెనుకు ఒక లక్షా 36 వేల మైళ్ళ వేగంతో ప్రయాణిస్తుంది, మన కంటి తెరపై పడి మెదడులోని దృష్టికేంద్రాన్ని ప్రభావితం చేస్తుంది. వెలుగుకు ఉన్న ఈ ప్రత్యేక స్థితి వేరు. ముస్లిములతోపాటు, ముఖ్యంగా అన్సారులతోపాటు బంధుత్వాలు, సంబంధాలు కలిగినవారు. అందువల్లనే ముస్లిముల్లో ఉపద్రవాలు సృష్టించే అవకాశాలు మెండుగా వారికి దొరికేవి. కొందరు విష్కల్మష హృదయులయిన ముస్లిములు సయితం తమ సాదా సీదాతనం చేత, లేదా బలహీనత కారణంగా వారికి పని ముట్టుగా, అండదండలుగా కూడా మారి పోవడం కద్దు; కాని వాస్తవంగా ఈ కపటుల ప్రపంచ వ్యామోహం వారి కళ్ళకు గంతలు కట్టివేసింది. ఈమాన్ (విశ్వాసం) ప్రకటించి నప్పటికీ, ఖుర్‌ఆన్ ద్వారా, మహనీయ ముహమ్మద్ (స) ద్వారా ప్రపంచంలో వ్యాపిస్తున్న కాంతికి వారు బహుదూరంగా ఉంటు న్నారు. ఈ సందర్భంలో వారిని సంబోధించకుండా వారిని గురించి సెలవిచ్చిన దానికంతటికీ మూడు లక్ష్యాలున్నాయి. ఒకటి, వారికి బాగా అవగతపరచాలన్నది.

*(పాదసూచిక 62మిగతా వచ్చే సంచికలో)*